# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16


## ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం



హనుమకొండ చౌరస్తా : ఇందిరానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

- దేశమంతా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నది
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు కావాలంటున్నారు
- కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా..
- వీధి వ్యాపారులకు అండగా ఉంటా..
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

3
6

- కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి జ్వాల
- బరిలోనే ఉంటానని ప్రకటించిన జంగా
- పరకాలలోనూ శాంతించని ఇనగాల
- పాలకుర్తిలో సీనియర్ల గరంగరం
- వర్ధన్నపేటలో పట్టువీడని నమిండ్ల



2లో

## హస్తంలో ఆరని మంటలు

అసమ్మతి జ్వాలలతో కాంగ్రెస్ ఇంకా అట్టుడుకుతున్నది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పార్టీ పరిస్థితి ఆగమైంది. కష్టపడ్డ వారికి అవకాశం రాలేదనే ఆవేదనతో పలువురు పార్టీని వీడుతుండగా, మరికొందరు తమ దారి తాము చూసుకుంటామని చెబుతుండడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. పార్టీ పెద్దలు ఎంత బుజ్జగించినా 'ససేమిరా' అంటూ అసంతృప్త నేతలు గరంగరంగానే ఉంటున్నారు. వారం ముందు పార్టీలో చేరి అభ్యర్థులుగా మారితే తమ పరిస్థితి ఏం కావాలని మండిపడుతున్నారు. ఇటు అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల వెంట తిరగలేక.. అటు తమ 'నేత'కు టికెట్ రాక కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. - వరంగల్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థికి ఎదురుగాలి

- నల్లబెల్లి ప్రచారంలో అడ్డుకున్న సొంత పార్టీ నాయకుడు
- సైకిల్ అడ్డుపెట్టి ఆ పార్టీ మండల అధ్యక్షుడి నిరసన

14



పరకాల : పార్టీలో చేరిన వారి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం

- అన్ని వర్గాల మద్దతు సీఎం కేసీఆర్‌కే..కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- కర్ణాటకలో 5 గంటల కరెంటుకే దిక్కులేదు
- తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్‌ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన చల్లా

16

నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అభ్యర్థుల నుంచి 10 వరకు స్వీకరణ, 13న పరిశీలన, 15న ఉప సంహరణకు అవకాశం ఇవ్వనున్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వర్ధన్నపేట తహసీల్దార్, నర్సంపేట ఆర్డీవో, జీడబ్ల్యూఎంసీ, హనుమకొండ ఆర్‌వో ఆఫీసుల్లో సర్వం సిద్ధం చేశామని, అభ్యర్థి వెంట కార్యాలయంలోకి నలుగురికే ప్రవేశం ఉంటుందని రెండు జిల్లాల ఎన్నికల అధికారులు తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.
- వరంగల్ (నమస్తేతెలంగాణ)/హనుమకొండ, నవంబర్ 2




2లో

## నేటి నుంచే నామినేషన్లు

10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన.. 15న ఉప సంహరణ

- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సర్వం సిద్ధం
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరణ
- వర్ధన్నపేట తహసీల్దార్, నర్సంపేట, పరకాల ఆర్డీవో, జీడబ్ల్యూఎంసీ, హనుమకొండ ఆర్‌వో ఆఫీసులో ఏర్పాట్లు
- బారికేడ్లు, పోలీసు బందోబస్తు, మీడియా సెంటర్లు, హెల్ప్‌డెస్క్‌లు
- అభ్యర్థి వెంట నలుగురికే అనుమతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి

## కార్యకర్తలు ప్రతి గడపకూ వెళ్లాలి

- సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించాలి
- లక్ష మెజార్టీ సాధనే లక్ష్యంగా పనిచేయాలి
- బీఆర్‌ఎస్‌కే ప్రజల పూర్తి మద్దతు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

14

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీవి మాయమాటలు
- మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్
- భీమదేవరపల్లి మండలంలో ప్రచారం

12



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్ కుమార్

## ఆశీర్వదించండి.. అండగా నిలుస్తా



మైనార్టీ నాయకులకు పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

- అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు
- నా గెలుపులో భాగస్వామ్యం కావాలి..
- వ్యాపారులకు అండగా ఉంటా
- కూరగాయల మార్కెట్‌లో నన్నపునేని విస్తృత ప్రచారం

11

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గ ప్రజలు కారుగుర్తుకు ఓటువేయాలి
- సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్‌ఎస్ జనరంజక పాలనపై చర్చ పెట్టాలి : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది

3